# మారుమూల గ్రామ విద్యార్థులకు ధర్మధారా ట్రస్ట్ అండ

## స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ పంపిణీ




**కొత్తగూడెం (ప్రతినిధి న్యూస్)** లక్ష్మీదేవిపల్లి మండలంలోని మారుమూల గ్రామమైన గడ్డిగుట్ట జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు రూప్లా నాయక్ అధ్యక్షతన, బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ధర్మాదార చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.



గ్రామ సర్పంచ్ సంతోష్ నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం బి శంకర్ చేతుల మీదుగా 30 మంది విద్యార్థులకు బ్యాగ్స్‌తో పాటు విద్యా సంవత్సరానికి అవసరమైన నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ వస్తువులను అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టి, మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ రూప్లా నాయక్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఎస్సిఆర్పి బి. రమేష్, పంచాయతీ సెక్రెటరీ శ్రీజ, జిపిఎస్ గడ్డిగుట్ట పాఠశాల ఉపాధ్యాయులు బేబీరాణి, రమకుమారి, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు లావుడ్యా ప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, గ్రామ యువత పాల్గొన్నారు.

## Dharmadhara Trust Supports Students in Remote Village

# School Bags and Stationery Distributed

**Republic News, Kothagudem :** School bags, notebooks and stationery were distributed to 30 students of GPS School, Gaddigutta, a remote village in Lakshmidevipalli Mandal, with the financial support of Dharmadhara Charitable Trust and under the aegis of Butterfly Charitable Trust. The materials were handed over by Sarpanch Santhosh Naik and Complex HM B. Shankar. The participants appreciated the initiative aimed at encouraging students and supporting children from underprivileged families. Complex SCRP B. Ramesh, Panchayat Secretary Sreeja, teachers Babyrani and Ramakumari, Sevalal Sena State leader Lavudya Prasad, members of the Amma Adarsha School Committee, parents, village elders and youth participated in the programme. Later, Dharmadhara Charitable Trust Coordinator Rupla Naik was felicitated for his service.

